క్లుప్తంగా

'సాక్షి' స్పెల్‌బీ సెమీఫైనల్స్‌లో విద్యార్థినుల ప్రతిభ



ప్రతిభచాటిన విద్యార్థినులు

మిర్యాలగూడ : హైదరాబాద్‌లోని బౌరాంపేట, శిఖరస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన సాక్షి స్పెల్ బీ సెమి ఫైనల్స్‌లో పట్టణంలోని శాంతిన గర్ వర్డ్ అండ్ డీడ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ ఎండీ కలీమ్ తెలిపారు. వివిధ దశల్లో నిర్వహించిన పరీక్షల్లో తమ విద్యా ర్థులు ఉత్తమ ప్రతిభ చూపి భవిష్యత్‌లో నిర్వ హించే పరీక్షలకు సన్నద్ధమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరిమ్మ ఇళ్ల సర్వేలో సర్వర్ మొరాయింపు

చందంపేట : ఇందిరమ్మ ఇళ్ల సర్వే క్షేత్ర స్థాయిలో చేపడుతున్న పంచాయతీ కార్యదర్శులు, సిబ్బం ది ఈనెల31లోగా పూర్తి చేయడం సాధ్యం కాక పోవవచ్చని పేర్కొంటున్నారు. సర్వర్ మొరాయి స్తుండడంతో సకాలంలో పూర్తి చేయలేని పరిస్థితి ఉందని పంచాయతీ కార్యదర్శుల సంఘం మం డల అధ్యక్షుడు నర్ర రామలింగారెడ్డి పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తున్న ఒత్తిడి ఓ వైపు ఈనెల 31లోగా పూర్తి చేయడం కష్టంగా మారిందని వాపోతున్నారు.

నేడు భూ భారతి చట్టంపై రైతులతో ముఖాముఖి

చందంపేట : రైతు దినోత్సవం సందర్భంగా చం దంపేట మండలంలోని కంబాలపల్లి గ్రామంలో రైతు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం భూ భారతి చట్టం-2024పై రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్ ఎస్ఎఫ్ ప్రెసిడెంట్ లచ్చిరెడ్డి ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. రైతు సేవా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించే కార్యక్రమానికి రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని తమ భూ సమస్యలపై సలహాలు, సూచనలు పొందవచ్చునని, భూ భారతి చట్టం-2024పై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గరిడేపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల పెండిం గ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు యాకూబ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జీపీ కార్మికుల జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు నెలలుగా జీపీ కార్మికుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు సంవత్సరానికి రెండు జతల యూనిఫాం అందజేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులరేజ్ చేయా లని కోరారు. కార్యక్రమంలో బాలకృష్ణ, నాగ రాజు, రామారావు, సైదులు, అంజిబాబు, శ్రీను, ముత్తయ్య, మహేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యానికి ధ్యానం ఎంతో దోహదం

హుజూర్‌నగర్ : సమగ్ర ఆరోగ్యానికి ధ్యానం ఎం తో దోహదం చేస్తుందని, ప్రతిఒక్కరూ తన దిన చర్యలో ధ్యానాన్ని ఒక భాగంగా చేసుకోవాలని ప్రిసెప్టర్ (ధ్యానగురువు) ముమ్మిడి రామా రావు, శిక్షకులు బీసీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని బృందావనంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ధ్యానంపై శిక్షణ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ధ్యానం అన్ని సమస్యలకు చక్కటి పరిష్కారమన్నారు. ధ్యానం చేసి ధ్యాన మహ త్తుని దాని ప్రభావాన్ని ప్రతిఒక్కరూ అనుభూతి చెందాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక సభలను విజయవంతం చేయాలి



మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర 6వ విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ అన్నారు. ఆదివారం పట్టణం లోని సంఘం ప్రాంతీయ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లును స్థానికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రం లో వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సారి నల్లగొండలో ఈనెల 28, 29, 30వతేదీల్లో నిర్వహిస్తున్నారని, మహాసభ ల్లో ప్రభుత్వ విద్యా రంగంపై మేధావుల ఆధ్వ ర్యంలో చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో సంఘం సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, జెట్టి కమల, చిక్కుళ్ల గోవిందు, రాజశేఖర్‌రెడ్డి, కిరణ్ బాబు, రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, జ్యోతి, ప్రవం తి, శ్రీను, చంద్రశేఖర్, వీరాస్వామి, చిరంజీవి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, నర్సయ్య, నాగమణి, సైదులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విధులు ఇక్కడ.. జీతం అక్కడ!

- జోరుగా ఉపాధ్యాయుల అక్రమ డిప్యుటేషన్లు
- ఆర్డర్లు లేవు.. ప్రభుత్వ అనుమతి ఉండదు
- కాంప్లెక్స్ పరిధి దాటి విధులు
- అధికారుల తీరుపై విద్యార్థి సంఘాల ఆగ్రహం



చింతపల్లి విద్యాశాఖ కార్యాలయం

చింతపల్లి : మండలంలో ఉపాధ్యాయుల డిప్యూటేషన్ ప్రక్రియ అస్తవ్యస్తంగా తయారైంది. మండల విద్యావ్యవస్థ పనితీరుపై ఉపాధ్యాయ సం ఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యూటేషన్లను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను విద్యాశాఖ అధికారు లు బేఖాతర్ చేస్తున్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేస్తుంది. కానీ కొందరు తమకు అనుకూలంగా ఉం టేనే అక్కడే విధుల్లో చేరుతుండగా, మరికొందరు తమకు అనుకూలమైన పాఠశాలల కోసం నిబంధ నలు తుంగలో తొక్కి అక్రమ డిప్యూటేషన్లపై మండ లాలు దాటి వెళ్తున్నారు వస్తున్నారు. ఇంకొందరు ఉన్నా పాఠశాలలలో విధులు నిర్వహించకుండా వారి అనుకూలమైన ప్రదేశానికి రాజకీయనాయ కుల పైరవీలతో వెళ్తున్నారు. దీంతో విధులు ఒక చోట జీతం ఒకచోట అన్నట్లుగా మారింది.

సక్రమంగా లేని రికార్డులు

వాస్తవానికి సర్దుబాటు ఆర్డర్ పొందిన వారు ఎక్కడ పనిచేస్తున్నారు. ఎందరు రిపోర్టు చేశా రనే రికార్డులు సక్రమంగా లేవని తెలుస్తోంది. అసలు మౌఖిక ఆదేశాలతో వారిని ప్రధా నోపాధ్యాయులు ఎలా చేర్చుకుంటున్నారనే ప్రశ్న కూడా తలెత్తుతుంది. జిల్లా అధికారుల అనుమతులతో జరిగిన డిప్యూటేషన్లలో సైతం అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇక జిల్లా కలెక్టర్, డీఈఓ అనుమతులు లేకుండానే అక్రమంగా మరి కొందరు డిప్యూటేషన్‌పై వెళ్లారు. అక్రమ డిప్యూటేషన్ల వల్ల అసలు విద్యార్థులు లేని పాఠశాలల్లో స్టాఫ్ ఉండగా, విద్యార్థులు ఉన్న దగ్గర టీచర్స్ లేక పిల్లల చదువులు వెనకబడి పోతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాలని మేధావులు, విద్యావంతులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

కాంప్లెక్స్ పరిధి దాటి..

ఉపాధ్యాయ డిప్యుటేషన్ల ప్రక్రియలో ముందుగా పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో మాత్రమే జరగాలి. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే ఒకే మండల పరిధిలోని పాఠశాలల మధ్య డిప్యూటేషన్లపై పం పొచ్చు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నత పాఠశాల టీచర్స్‌ను మాత్రం అదే మండలాలోని పాఠశాల లకు పంపించే వెసులుబాటు ఉంది. కానీ, ప్రస్తుతం నిబంధనలు గాలికొదిలేసి, ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తమకు నచ్చిన ప్రాంతంలో ఇతర మండలాలు, నియోజకవర్గాలకు సైతం డిప్యూటేషన్లపై వెళ్తున్నారు. అలా కొండమల్లే పల్లి మండలం గన్యానాయక్ తండా ప్రాథమిక పాఠ శాల ఎస్జీటీ టీచర్ చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహి స్తూ కొండమల్లేపల్లి మండలంలో జీతాలు తీసుకుం టున్న వారు ఉన్నారు. చింతపల్లి మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు దేవర కొండ ఖిల్లా బజారులో విధులు నిర్వహిస్తున్నారు. నేల్వలపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పోలేపల్లి రామ్‌నగర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. దేవరకొండ కిల్లా బజార్ ఉపాధ్యాయురాలు గోడ కొండలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే పిల్లలు ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో సర్దుబాటు చేస్తే అక్క డికి వెళ్తే తలనొప్పని కొందరు సుముఖంగా లేరని, ఉత్తర్వులు కాకుండా అధికారుల మౌఖిక ఆదేశాలు, పైరవీలతో పనిచేస్తున్నవారూ ఉన్నారనే విమర్శలు ఉన్నాయి.

విచారణ జరపాలి



చింతపల్లి, మండలం నాగార్జున సాగర్ -హైద రాబాద్ జాతీయ రహదారి పై ఉండడంతో వారికి అనుకూలమైన పాఠశా లను ఎంచుకొని విధులు నిర్వహిస్తూ న్నారు. దీంతో పేద విద్యార్థులు నష్టపోవడంతో పాటు, జీతాల పేరుతో ప్రజాధనం దుర్వి నియోగం అవుతుంది. డిప్యూటేషన్లపై వెళ్లిన వారికి సైతం అనుకూలంగా జీతాలు జారీ చేస్తున్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మం డల విద్యాధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి.

– షేక్ శంషుద్దీన్ ఏఐఎస్ఎఫ్ నాయకులు

చెస్ ఆడితే మేధస్సు పెరుగుతుంది

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : చెస్ ఆడితే విద్యార్థుల్లో మేధస్సు పెరగడంతో పాటు మానసికంగా బలంగా ఉం టారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని రామచంద్రగూడెంలోగల ఐఎంఏ కార్యాలయంలో డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి క్రీడాకారులతో కలిసి చెస్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు చెస్‌ను నిత్యం ఆడుతుండడం వల్ల చదరంగంలోని ఆటుపోట్లనే కాకుండా జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు సైతం తట్టుకునేందుకు ప్రణాళికలు రూపొందించేందుకు చెస్ దోహదపడుతుంద న్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, నిర్వాహకులు మాశెట్టి శ్రీనివాస్, దివ్యశ్రీ, గీత, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్య క్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో పడి పూజ సందర్భంగా రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సం దర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అనం తరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నీల రవికుమార్, చంద్రమౌళి గురుస్వామి, రమావత్ మోహన్ కృష్ణ, రమావత్ తులిసిరం, వడ్త్యా బలు, పగిడిమర్రి సతీష్ తదితరు లు ఉన్నారు.

మహాలక్ష్మమ్మ ఆశీస్సులు పొందాలి

చందంపేట : భక్తులు మహాలక్ష్మమ్మ ఆశీస్సులు పొం దాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీం ద్రకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన మహాలక్ష్మమ్మ పండుగ సందర్భంగా ఆయన దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు జర్పుల లోక్యానాయక్, యాసాని రాజవర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, మోహన్, గోవర్ధన్, బాలు తదితరు లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులను ఇబ్బంది పెడితే ఊరుకోం



మాట్లాడుతున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

మిర్యాలగూడ : రాజకీయాలను దృష్టిలో పెట్టుకోని ఆర్యవైశ్యులను ఇబ్బందులు పెడితే ఊరుకోబోమని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.లక్ష్మీనారాయ ణ అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి- అద్దంకి బైపా స్ రోడ్డుపై ఆర్యవైశ్య మహిళ విభాగం నాయకు రాలు రాయపూడి భవానికి చెందిన స్థలాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. సర్వే నంబర్.711/అలో 2012లో 22గుంటల భూమిని కొనుగోలు చేసిందని దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఎల్ఆర్ఎస్, ఇంటి నంబర్లు అన్ని అనుమతులు ఉన్నాయన్నారు. అందులో ప్రభుత్వ భూమి ఉందని రెవెన్యూ అధికారులు బలవంతంగా ఫెన్సింగ్‌ను కూల్చివేయ డతో రూ.6లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు. ఎలాంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా రాజకీయ కక్షతో ఫెన్సింగ్‌ను కూల్చడం సరికాద న్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్ర యిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భార్గవ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాల ఉప్పల శారదా, ప్రధాన కార్యదర్శి నల్లమల్లి సామ్రా జ్యలక్ష్మి, రాష్ట్ర నాయకులు రవి, అదిరి వెంకటేశ్వర్లు, రాయపూడి భవాని, రాయపూడి ఉమాశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి



హాలియా : నిరసన వ్యక్తం చేస్తున్న ఆశ వర్కర్లు, సీఐటీయూ నాయకుడు సైదులు

హాలియా : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18వేలు నిర్ణయించి వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హాలియా పట్టణంలో ఆయన ఆశా వర్కర్లతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ ఈనెల 15 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే జీపు జాతా ఈనెల 25న నల గొండకు చేరుకుంటుందని ఆ జాతకు ఆశా కార్మికు లు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. తక్షణమే ఆశా వర్కర్ల సమ స్యలు పరిష్కరించి పీఎఫ్, ఈఎస్ఐ ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లను డిమాండ్ చేశారు. అనంతరం ఆశా జాత కర పత్రాలను ఆయన విడుదల చేశారు. కార్యక్రమం లో వెంకటమ్మ, జహీరా, లక్ష్మీ, పార్వతి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

వెంకటస్వామి, పీవీ రావులకు నివాళి



వెంకటస్వామి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి గడ్డం వెంకటస్వామి 10వ వర్ధంతి, మాజీ ఐఏఎస్ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పీవీరావు 19వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అద్దంకి-నార్కట్‌పల్లి బైపాస్ రోడ్డు లో రామచంద్రాగూడెం చౌరస్తా వద్ద వెంకటస్వా మి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డాక్టర్ జాడీ రాజు, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, మహిళా జాతీయ అధ్య క్షురాలు గాజుల పున్నమ్మ, రాష్ట్ర కార్యదర్శి బొప్పని నాగేష్, సోషల్ మిడియా అధ్యక్షురాలు ధనమ్మ, వనపట్ల శోభలతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న గౌడ సంఘం యూత్ సభ్యులు

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామా నికి చెందిన నూనగంటి వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన శ్రీ కంఠ మహేశ్వరస్వామి గౌడ సంఘం యూత్ సభ్యులు ఆదివారం రూ.27,500 ఆర్థిక సాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలో ఎవరికీ ఏ ఆపద వచ్చినా తమవంతుగా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మహిళా కూలీలు కొమ్మన బోయిన మంగమ్మ, గుండెబోయిన భాగ్యమ్మ, మాలి కరుణమ్మ, సైదమ్మ, బారి మస్తాన్‌లు సైతం తమవంతుగా మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బుర్రి వెంకన్న, బొమ్మగాని సతీష్, హరికృష్ణ, సైదు లు, కత్తి జానయ్య, జెర్రిపోతుల గిరిబాబు, వెంకటే ష్, పందుల అజయ్, బొల్లెపల్లి బక్కయ్య, నాగ రాజు, రవి, వెంకన్న, నరేష్, నవీన్, కానుగ రాము లు, జానయ్య, శ్రీను, వెంకటేష్, రాజశేఖర్, సుమన్, నాగయ్య, రామకృష్ణ, శ్రీరాములు తదిత రులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడి ఫ్లెక్సీకి పాలాభిషేకం



అమరవీరుల స్థూపం వద్ద పాలాభిషేకం చేస్తున్న కళాకారులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ కోసం గజ్జెకట్టి, గళం విప్పిన కళాకారులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శాసనమం డలి సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ ప్రకటించడంపై మిర్యాల గూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలకు చెందిన కళాకారులుహర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉద్యమ నిరుద్యోగుల కళాకారుల సంఘం రాష్ట్ర నేత కమల్ హాసన్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్య మించిన నిజమైన కళాకారులు, కవులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి కళాకారుల ఉసురు తగిలిం దన్నారు. ప్రభుత్వం నిర్ణయంపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సాం స్కృతిక సారథి చైర్మన్ వెన్నెల చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కందుకూరి సుదర్శన్, అమరారపు తిరుమలేష్, రెమడాల శ్రీనివాస్, ఆదిమల్ల ఎల్లయ్య, సత్య నారాయణ, వేణు, మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి



మాట్లాడుతున్న తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వే షన్లపై స్పష్టమైన వైఖరిని ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లోకి వెళ్లాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన యువజన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాం గ్రెస్ పార్టీ తన ఎన్నికల మెనిఫెస్టోలో బీసీలు రాజకీ యంగా ఎదగాలని, ఆనాడు ప్రకటించిన ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత బీసీ రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరీని ప్రక టించడం లేదన్నారు. 42శాతం రిజర్వేషన్లు ప్రక టించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లోకి వెళ్లా లని, లేని యడల ఎద్యమం తప్పదన్నారు. ఈ సమావేశంలో ఎర్రబెల్లి గంగాధర్, గోవాడ కిరణ్, అనిల్, సైదులు, రమేష్, ఉపేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు, కాలువ వెడల్పు చేయించాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బైపాస్ రోడ్డు లో గల వివేకానంద కాలనీ నుంచి అద్దంకి-నార్క ట్‌పల్లి రోడ్డు వరకు కాలువ, రోడ్డు వెడల్పు చేయా లని కోరుతూ ఆదివారం మున్సిపల్ చైర్మన్ తిరున గరు భార్గవ్‌కు ఆ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఈ రోడ్డులో కాలువనీరు రోడ్డుపైకి చేర డంతో నీరు నిల్వ ఉంటుందని, మున్సిపాలిటీ ద్వారా వెంటనే కాల్వ పూడికతీత తీయడంతో పాటు వెడల్పు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలని అసోసియేషన్ నాయకు లు తులసిరాం, అలివేలు, బిక్షమయ్య, సైదాచారి, రాజు, డీఎం రెడ్డి, విజయ్‌కుమార్, జ్యోతి, అంబటి కృష్ణ, నాగునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, పెద్దు లు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

బూత్ కమిటీలతో బీజేపీ బలోపేతం



గుర్రంపోడు : బూత్ కమిటీ సభ్యులకు నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

గుర్రంపోడు : బీజేపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు బూత్ కమిటీలు కృషిచేయాలని రాష్ట్ర బీజేపీ సభ్యత్వ సహ ప్రముఖ్ గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు పోతెపాక సాంబయ్యలు అన్నారు. ఆదివారం సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కొప్పోలు గ్రామంలో బూత్ కమిటీలను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొప్పోలులో బీజేపీ జెం డా ఎగురవేయాలన్నారు. 46వ బూత్ కమిటీ అధ్య క్షుడిగా బైరవోని గణేష్, 47వ బూత్ కమిటీ అధ్యక్షు డిగా సింగం నరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షుడు వినోద్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ముసుకు పృథ్వీ, సీనియర్ నాయకులు రవి, యువమోర్చా మండల అధ్యక్షుడు రామకృష్ణ, వెంకటేష్, నాగరాజు, శివశం కరాచారి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి

త్రిపురారం : గ్రామ స్థాయిలో బీజేపీని బలోపే తానికి చేయాలని రాష్ట్ర బీజేపీ సభ్యత్వ సహ ప్రము ఖ్ గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మం డలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో బీజేపీ కార్యక ర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం పెద్ద దేవులపల్లి గ్రామ పరిధిలో 259 బూత్ లెవల్ అధ్య క్షుడిగా అంబటి మహేష్‌ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల బీజేపీ అధ్యక్షుడు హరీష్, ప్రధాన కార్యద ర్శి కొప్పు సోమయ్య, రమేష్, హుస్సేన్, మహేష్, బోస్క నాగరాజు, శంకర్, లక్ష్మీ నారాయణ, మహే ష్, తాడబోయిన పిచ్చయ్య, శిరసనగుండ్ల మహేష్, వినోద్, నాగరాజు, సింగం సాయి పాల్గొన్నారు.

గోవులను తరలిస్తున్న వాహనాల పట్టివేత



వాహనాల్లో తరలిస్తున్న గోవులు

చింతపల్లి: గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహ నాలను ఆదివారం బీజేపీ నాయకులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మల్లేపల్లి వైపు నుంచి హైదరాబాద్‌కు రెండు మినీ డీసీఎంలలో 12 గోవు లను తరలిస్తుండగా మార్గమధ్యలో మాల్ వెంకటే శ్వర్‌నగర్ వద్ద బీజేపీ కార్యకర్తలు వాహనాలను అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. పట్టుబడిన గోవులను పోలీసులు గోశాలకు తరలిం చి కేసు నమోదు చేశారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

హాలియా : పట్టణం లోని నాగార్జున ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం స్థానిక న్యూకిడ్స్ పాఠశాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వగురువు లు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం పూర్వవిద్యా ర్థులు తమ గురువులను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పూర్వవిద్యార్థులు శివ, రాజశేఖర్, గౌతం, మహేష్, యుగేందర్, మధు, అశోక్, రమ్య, మౌనిక, రేణుక, అరుణ, నబియా పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు

- నిడమనూరు మండలంలో 6, త్రిపురారంలో 5 గ్రామాలు
- ఆమోదం లభిస్తే పెరగనున్న పంచాయతీలు



త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాల్లో అర్హత కలిగిన పల్లెలకు చిన్న గ్రామ పంచాయ తీలను ఏర్పాటు చేయడానికి అధికారులు నిబంధ నల ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 500 జనాభా ఉన్న పల్లెలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. దీంతో త్రిపురారం మండలంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో 11, నిడమనూరు మండ లంలో 9నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పా టయ్యాయి. ప్రస్తుతం నిడమనూరు మండలంలో గోవిందన్నగూడెం, జంగాలవారిగూడెం, మార్తివారి గూడెం, రాంనగర్ తండా, గగ్గెనపల్లి వారి గూడెం, కుంటిగోర్ల వారి గూడెం తండాలు, త్రిపురారం మం డలంలోని పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్లకంటీ గూడెం, త్రిపురారం గ్రామ పం చాయతీ పరిధిలోని జంగాల కాలనీ(దుబ్బ మీద), నీలాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఘం టారావు క్యాంపు, మాటూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చౌళ్ల తండా, కంపాసాగర్ గ్రామ పం చాయతీ పరిధిలోని కొమటిగూడెం గ్రామాలను అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ఆదేశానుసారం పంపినట్లు ఆయా మండలాల అధికారులు పేర్కొ న్నారు. ప్రస్తుతం నిడమనూరులో 6, త్రిపురారం లో 5 నూతన గ్రామ పంచాయతీలను ప్రభుత్వం ఆమోదిస్తే ఆయా మండలల్లో గ్రామ పంచాయతీల సంఖ్య పెరగనుంది.

గ్రామాలు అభివృద్ధి చెందుతాయి



చిన్న పల్లెలు గ్రామ పంచాయ తీలు ఏర్పాటు కావడంతో అభి వృద్ధి చెందుతాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులకు పాలన సులభంగా ఉంటుంది. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి.

– వెంకట్‌రెడ్డి, గగ్గెనపల్లి వారి గూడెం

మా తండాల్లో మా పాలన సాధ్యం



చిన్న తండాలను గ్రామ పం చాయతీలుగా ఏర్పాటు చేయటం వల్ల మాతండా లను మేము పరిపాలించు కోవడానికి అవకాశం ఉం టుంది. గిరిజన తండాలను అభివృద్ధి చేసు కోవడానికి నిధులు అందుతాయి. నిబంధనల ప్రకారం అధికారులు తండాలను గ్రామ పం చాయతీలుగా ఏర్పాటు చేయాలి.

– వెంకట్రంనాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు